# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-1 జనవరి 21, 2015

దేశవ్యాప్తంగా చాలా రాష్ట్రాల్లో విస్తరించిన స్వైన్‌ఫ్లూ ప్రభావాన్ని తెలంగాణలో వీలైనంత తగ్గించడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అధికారులను ఆదేశించారు. స్వైన్‌ఫ్లూ పై సచివాలయంలో బుధవారం ముఖ్యమంత్రి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి డా.టి.రాజయ్య, మంత్రులు టి.హరీష్ రావు, టి.నాగేశ్వర్ రావు, ఎంపి బూర నర్సయ్య గౌడ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్‌శర్మ, మున్సిపల్ శాఖ కార్యదర్శి గోపాల్, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ ప్రసాద్, పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి రేమాండ్ పీటర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమీషనర్ జనార్దన్‌రెడ్డి, జిహెచ్ఎంసి కమీషనర్ సోమేష్ కుమార్, డిఎంఇ పుట్ట శ్రీనివాస్, నిమ్స్ డైరెక్టర్ నరేంద్రనాథ్,మెడికల్ హెల్త్ డైరెక్టర్ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా స్వైన్‌ఫ్లూ విస్తరిస్తున్న విధానాన్ని, రాష్ట్రంలో పరిస్థితిని ముఖ్యమంత్రి సమీక్షించారు. స్వైన్‌ఫ్లూ వ్యాధిపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి చెప్పారు. సమీక్షా సమావేశం నుంచే ముఖ్యమంత్రి కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి ప్రకాష్ నడ్డాతో మాట్లాడారు. అంతకుముందే ముఖ్యమంత్రి ప్రధానమంత్రి నరేంద్ర మోడితో మాట్లాడారు. స్వైన్‌ఫ్లూ పై తాము యుద్ధం చేయాలని నిర్ణయించుకున్నామని కేంద్ర సహాయం కావాలని అభ్యర్థించారు. కేంద్రం తరపున ఒక ఉన్నతస్థాయి వైద్య బృందాన్ని రాష్ట్రానికి పంపడానికి, అవసరమైన మందులు అందించడానికి ప్రధానమంత్రి, కేంద్ర ఆరోగ్య మంత్రి అంగీకరించారు. 50 వేల ట్యాబ్లెట్లు, 10 వేల సిరప్‌లు, రోగ నిర్ధారక పరీక్షలు చేసే యంత్రాలు వెంటనే అందించాలని కేసిఆర్ చేసిన విజ్ఞప్తికి వారు సానుకూలంగా స్పందించారు.

బుధవారం రాత్రి వరకు కేంద్రం నుండి ప్రత్యేక బృందం, మందులు వచ్చే అవకాశం ఉందని ముఖ్యమంత్రి వెల్లడించారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తి మేరకు కేంద్ర సహాయానికి సంబంధించి కేంద్ర మంత్రులు వెంకయ్యనాయుడు, బండారు దత్తాత్రేయ సమన్వయ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆరోగ్య శాఖ కార్యదర్శి సురేష్‌చందా బుధవారం దిల్లి వెళ్లి కేంద్ర మంత్రిని, అధికారులను కలుసుకుని పరిస్థితిని వివరించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్ శర్మ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు. కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ఇదిలా జరుగుతుండగానే ముఖ్యమంత్రి సచివాలయంలో ఉన్నత స్థాయి సమావేశంలో స్వైన్‌ఫ్లూ పై పలు నిర్ణయాలు తీసుకున్నారు.

★ పరిస్థితిని సమీక్షించడానికి జిల్లాకు ఒక సీనియర్ ఐఎఎస్ అధికారిని ప్రత్యేకంగా నియమిస్తారు. జిహెచ్ఎంసి పరిధిలోని 5 జోన్లకు ఐదుగురు సీనియర్ ఐఎఎస్ అధికారులను నియమిస్తారు. ఈ అధికారులతో ప్రభుత్వ ప్రధానకార్యదర్శి రాజీవ్‌శర్మ ప్రతిరోజు సమీక్ష నిర్వహిస్తారు.

★ మొత్తం పరిస్థితిని సమీక్షించడానికి ఆరోగ్య శాఖ కార్యదర్శి, డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్, డైరెక్టర్ మెడికల్ హెల్త్, డైరెక్టర్ ఐపిఎమ్, డైరెక్టర్ నిమ్స్, కమీషనర్ వైద్య విధాన పరిషత్ లతో కూడిన కమిటీని ప్రభుత్వం నియమించింది.

★ ప్రతి జిల్లా, ఏరియా ఆసుపత్రుల్లో స్వైన్‌ఫ్లూ మందులను అందుబాటులో ఉంచుతారు. ప్రతి జిల్లాలో కూడా స్వైన్‌ఫ్లూ నిర్ధారక కోసం ల్యాబరేటరీలు (ఐపిఎమ్ ఇన్సిట్యూట్ ఆఫ్ ప్రీవెంటివ్ మెడిసిన్ ల్యాబరేటరీస్) పెడుతున్నారు. ఆసుపత్రులకు బుధవారం రాత్రి వరకు మందులు అందుతాయి.

★ గాంధీ, ఉస్మానియా, నిలోఫర్, ఫివర్ ఆసుపత్రులలో ప్రస్తుతం ఐసోలేషన్ సౌకర్యం ఉంది. వాటిని మరింత మెరుగు పరుస్తారు. అన్ని జిల్లా ఆసుపత్రులలో క్లీన్ రూమ్స్ ఏర్పాటు చేస్తారు.

★ అన్ని ఆసుపత్రులలో స్వైన్‌ఫ్లూ చికిత్స ఉచితంగానే నిర్వహించాలి. ఇందుకోసం ప్రైవేటు ఆసుపత్రులు కూడా సామాజిక బాధ్యతగా గుర్తించి ఉచిత వైద్యం అందించి సహకరించాలి.

★ స్వైన్‌ఫ్లూ ను కూడా ఆరోగ్యశ్రీలో చేర్చడం జరిగింది.

★ ప్రతి ఆసుపత్రిలో స్వైన్‌ఫ్లూ బాధితుల కోసం ప్రత్యేక వార్డు కేటాయించాలి.

★ జిల్లా కలెక్టర్లు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు వారి వారి నియోజకవర్గాలలోనే ఉండి పరిస్థితిని సమీక్షించాలి.

★ మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో యుద్ధ ప్రాతిపదికన స్పెషల్ హై సానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలి. ఎక్కడికక్కడ మురికి కాలువలు శుభ్రం చేయాలి. బ్లీచింగ్ పౌడర్ చల్లాలి, మురికి గుంటలను తొలగించాలి. అవసరమయితే పారిశుద్ధ్య సిబ్బందిని పెంచైనా సరే ఈ పనులు నిర్వహించాలి. మలేరియా స్ప్రే చల్లాలి.

★ మొత్తం వైద్య సిబ్బంది ఎక్కడికక్కడ అందుబాటులో ఉండి ప్రజలకు అవగాహన కల్పించాలి. రోగ లక్షణాలు ఉన్నవారికి పరీక్షలు నిర్వహించాలి. మెరుగైన వైద్యం అందుబాటులో ఉండే ఆసుపత్రులకు తరలించాలి.

★ స్వైన్‌ఫ్లూ సోకినవారి ఇంటిని వైద్య సిబ్బంది సందర్శించాలి. ఇంట్లో మరెవరికైనా ఈ వ్యాధి సోకిందా అనే విషయం పరిశీలించాలి. ఇంటిని, పరిసరాలను శుభ్రం చేయాలి. స్వైన్‌ఫ్లూ వ్యాధి సోకిన వారి వివరాలను కార్పోరేషన్లు/ మున్సిపాలిటీలు/గ్రామపంచాయతీలు/ జిహెచ్ఎంసి అధికారులకు తెలియజేయాలి.

★ దగ్గు, జ్వరం వచ్చిన వారు వెంటనే డాక్టర్లను సంప్రదించాలి.

★ డయాబెటిక్ పేషెంట్లు, గర్భిణీలు, ఐదేళ్లలోపు పిల్లలు, వృద్ధులకు రోగ నిరోధక శక్తి తక్కువ ఉంటుంది కాబట్టి వారికి స్వైన్‌ఫ్లూ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. వారు మిగతా వారికన్నా ఎక్కువ జాగ్రత్తగా ఉండాలి.

★ మరో 20 రోజుల పాటు చలిగాలుల తీవ్రత ఉంటుందని, ఉష్ణోగ్రతలు బాగా పడిపోతాయని వాతావరణ శాఖాధికారులు చెపుతున్నారు. ఈ వాతావరణం స్వైన్‌ఫ్లూ ప్రబలడానికి అనుకూలం. కాబట్టి వీలైనంత వరకు చలిలో తిరగడం మానాలి. వేడి వాతావరణంలో ఉండడానికి ప్రాధాన్యతనివ్వాలి. ఒక మనిషి నుండి ఇంకో మనిషికి వ్యాపిస్తుంది కాబట్టి రద్దీ ఉన్న ప్రాంతాల్లో తిరగడం మంచిది కాదు.

★ అన్ని సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లు ఎప్పటికప్పుడు పరిశీలించాలి. హాస్టళ్లలో పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలి. డెట్టాల్‌తో శుభ్రం చేయాలి. బ్లీచింగ్ పౌడర్ చల్లాలి.

★ ప్రతి వ్యక్తి కూడా వ్యక్తిగత పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలి.

★ స్వైన్‌ఫ్లూ పై అవగాహన కల్పించడానికి, వ్యాధి సోకే అవకాశం ఉన్న వారిని అప్రమత్తం చేసేందుకు, వ్యాధి సోకిన వారికి జాగ్రత్తలు చెప్పేందుకు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమం నిర్వహించాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది.

<u>ప్రత్యేక అధికారుల నియామకం</u>

1. ఆదిలాబాద్ – ఆధార్‌సిన్హా
2. కరీంనగర్ – వినోద్‌కుమార్ జి.అగర్వాల్
3. నల్గొండ – రంజీవ్ ఆర్. ఆచార్య
4. మహబూబ్‌నగర్ – జె.రేమాండ్ పీటర్
5. రంగారెడ్డి – వాణి ప్రసాద్
6. ఖమ్మం – అరవింద్ కుమార్
7. వరంగల్ – బి.పి.ఆచార్య
8. మెదక్ – బి.వెంకటేశం
9. నిజామాబాద్ – డా.బి.జనార్దన్‌రెడ్డి

10. హైదరాబాద్ జోన్ –1 రాజేశ్వర్ తివారి

జోన్ –2 ఆర్‌వి.చంద్రవదన్

జోన్ –3 సునిల్‌శర్మ

జోన్ –4 అహ్మద్ నదీం

జోన్ –5 హర్‌ప్రీత్‌సింగ్

---

సిపిఆర్ఓ టు సిఎం